

2లో

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 14 ఆదివారం సంపుటి : 28 సంచిక : 11

# తాటిపర్తి ఆత్మీయ కలయికతో కేడర్ లో కనిపించిన జోష్

### - నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిన సెవెన్ హిల్స్ ప్రాంగణం





అగ్ని న్యూస్,మార్కాపురం: యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి నాయకుల ఆత్మీయ కలయిక మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్ నందు శనివారం నిర్వహించారు. ఎర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన ఈ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. సెవెన్ హిల్స్ ప్రాంగణం అంతా యర్రగొండపాలెం లోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రాంగణమంతా జన సందోహంతో నిండి పోయింది. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏ ఒక్కరిని మరవకుండా, ప్రతి వ్యక్తిని కలుపుకుంటూ ముందుకువెళ్తానని తెలుపుతూ మనందరం జగనన్న సైనికులం అని అన్నారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దారవీడు, దోర్నాల, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

---

## అక్రమ మద్యం స్వాధీనం

### - ఇరువురు అరెస్టు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం డివిజన్లో వేర్వేరు చోట్ల బస్సులలో సెబ్ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, బెంగుళూరు నుంచీ వచ్చిన బస్ లలో అక్రమంగా తెలంగాణ, కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన వ్యక్తి నుంచి 2ఫుల్ బాటిల్స్,

2లో

## కే కొత్తపల్లిలో వికసిత్ సంకల్పయాత్ర



అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భారత్ వికసిత్ సంకల్ప యాత్ర శనివారం మండలంలోని కే కొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో తోట చందన, ఎంఈఓ రాందాస్ నాయక్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించారు. డిజిటల్ స్క్రీన్ మీద సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,

2లో

## వేములకోటలో అట్టహాసంగా

# భవిష్యత్తుకు గ్యారెంటీ



2లో

## ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందజేసిన బీసీ సంఘం నేత రంగస్వామి గౌడ్



అగ్నిన్యూస్,మార్కాపురం:డివిజన్ కేంద్రమైన మార్కాపుర ం పట్టణంలోని పలు ఆలయాల అభివృద్ధికి బీసీ సంఘ ం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామి గౌడ్ దం పతులు శనివారం విరాళాలు అందజేశారు. ఇందులో భాగంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం గోపురా ల అభివృద్ధికి రూ 1,00,116 లను ఆలయ కమిటీ చై ర్మన్ పెనుగొండ కేశవరావుకు, తూర్పు వీధిలోని బంగా రమ్మ ఆలయానికి రూ 50,116 లను ఆలయ కమిటీకి, అలాగే కంభం రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆ లయానికి రూ 51,116 లను ఆలయ కమిటీ చైర్మన్ చ క్కా మాల కొండ నరసింహ రావు లకు ఇండ్ల రంగస్వా మి గౌడ్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆల యాల అభివృద్ధికి విరాళాలు అందజేసిన ఇండ్ల రంగ స్వామి గౌడ్ దంపతులను ఆలయ కమిటీ ల ప్రతినిధు లు అభినందించారు.

## బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్




అగ్ని న్యూస్, గిద్దలూరు: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 22(180ఎం.ఎల్) మద్యం బాటిళ్లను స్వాధీ నం చేసుకున్నారు.

## శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యుల తో కలిసి శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో గిద్దలూరు శాసన సభ్యులు దర్శించుకున్నారు. స్వామి వారి ద ర్శనం అనంతరం దేవస్థానం అధికారులు, వేద పండితులు రంగనాయక మండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలతో వేద ఆశీర్వాదాలు అందచేశారు.

## అక్రమ మద్యం స్వాదీనం - ఇరువురు అరెస్టు

2హాఫ్ బాటిల్స్ ఒక క్వాటర్ బాటిల్ స్వాదీనం చేసుకుంటే,కర్ణాటక నుంచి వచ్చిన వ్యక్తి నుంచి 11 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం పై ప్రత్యేక నిఘా ఉంటుందని సెబ్ అధికారులు తెలిపారు.

## కే కొత్తపల్లిలో వికసిత్ సంకల్పయాత్ర

సంకల్పయాత్ర అసెంబ్లీ ఇన్చార్జ్ సైకం శివప్రసాదరెడ్డి, మార్కాపురం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కెవి రమణ రావు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములకోటలో అట్టహాసంగా భవిష్యత్తుకు గ్యారెంటీ

అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన కుమారుడు కందు ల విష్ణువ్ రెడ్డి మండలంలోని వేములకోట గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అ మలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతిఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండ ల తెలుగుదేశం మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, జంకె రమణారెడ్డి , రమేష్, వేములకోట గ్రామ తెలుగుదే శం నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు.

## ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్వే మార్షల్ ఆర్ట్ స్కూల్ విజయోత్సవ ర్యాలీ




అగ్ని న్యూస్,మార్కాపురం: ఇటీవల రాజస్థాన్ లోని జైపూర్ నగరంలో జరిగిన 2023 – 2024 24వ స్వే మార్షల్ ఆ ర్ట్ నేషనల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున మార్కాపురం విద్యార్థులు షేక్ హుస్సేన్ బాషా,షేక్ యాసీన్ బాషా,షేక్ జోయాసిద్ధికి,షేక్ ముస్కాన్, షేక్ షాకిల్, జే కే ఎస్ సి భార్గవ్, పి ఎస్ వి శివ, ఎస్ జస్వంత్ రెడ్డి గోల్డ్ మెడల్ ను,ఇ మ్మడి తేజస్ 2023-2024 కీయో ఢిల్లీ నేషనల్ బ్రౌన్ మెడల్ సాధించారు. లోగడ జరిగిన సౌత్ జోన్ 2023 కరాటే ఛాంపియన్షిప్ గోల్డ్ మెడల్స్ అంతకు ముందు 2022లో జరిగిన ఢిల్లీ కియో కరాటే నేషనల్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు అందరికీ పట్టణంలోని ఎమ్మెస్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కరాటే మాస్టర్లు మారం రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట ప్రసాద్ లు పాల్గొన్నారు. మా ర్కాపురం లోని పురవీధుల్లో ఊరేగింపు చేసి ,సన్మానం నిర్వహించారు. నేషనల్ లెవెల్ లో మెడల్స్ రావటం పట్ల ప లువురు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ స్వే చైర్మన్ షేక్ ఇస్మాయిల్ వీరిని అభినందించా రని ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాసులరెడ్డి, తోట ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

### శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో
# గోదాదేవికి నీరాటోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం గోదాదేవికి నీరాటోత్సవం నిర్వహించారు.గత నెల రోజులుగా ప్రతిరోజూ తెల్లవారుజామున గోదా అమ్మవారు రచించిన పాశురాలు స్వామి వారికి నివేదిస్తూ శనివారం గోదా అమ్మవారికి నీరాటోత్సవం కార్యక్రమంతో పాటు ఆండాల్ గోష్టి, మహిళా భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అమ్మవారికి, స్వామివారికి పంచామృతాలతో ఆలయ అర్చకులు దరూరి అరుణ్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిపాటి రామారావు,ఉపాధ్యక్షులు నిట్టూరి వెంకట రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు బట్టలు పంపిణీ



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని దేవరాజు గట్టు కాశీనాయన ఆశ్రమంలో మైల నాగిరెడ్డి ఆర్థిక సహకారంతో దుప్పట్లు, దుస్తులను కాశీనాయన ఆశ్రమ కమిటీ సభ్యులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, కాశీ నాయన కమిటీ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి తో పాటు కమిటీ సభ్యులు హాజరై ఆశ్రమంలో పనిచేసే సేవకులకు, సాధువులకు, మహిళకు దుప్పట్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఆశ్రమానికి ఎన్నో విధాల సహకరిస్తున్న మైల నాగిరెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయాలని సంకల్పంతో వారి ఆర్థిక సహకారంతో వస్త్రాలను పంపిణీ చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీ నాయన ఆశ్రమం కమిటీ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి కుందూరు బాలిరెడ్డి, కమిటీ సభ్యులు రావి చెంచిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి కుందుర్ రమణారెడ్డి, గోగిరెడ్డి నారాయణరెడ్డి, తిరుమల్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

### వాసవి వనిత ఆధ్వర్యంలో
# ముగ్గుల పోటీలు







అగ్ని న్యూస్,మార్కాపురం: సంక్రాంతి సందర్భంగా గాంధీ బజారులో ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గార్లపాటి రామకృష్ణ, కార్యదర్శి బచ్చు ప్రభాకర్, కోశాధికారి పాదర్తి హరిబాబు, వనిత క్లబ్ అధ్యక్షులు సూరే శ్రీదేవి,శ్రీలక్ష్మి,ధనలక్ష్మి లు, క్లబ్ మాజీ గవర్నర్లు గోళ్ళ వరలక్ష్మి, సూరే ఉమాదేవి, దేసు ప్రసాదు, జోనల్ చైర్మన్లు నారాయణ వెంకటేశ్వర్లు, తడికమళ్ళ పద్మావతి, నారాయణం లావణ్య సూరే కేశవ పాల్గొన్నారు.

# క్రీడాకారిణి శ్రీవాణికి ఆర్థిక సహాయం అందచేసిన శ్రీ కృష్ణ సేవా సమితి ప్రతినిధులు

### - ఎంపీడీవో తోట చందన చేతుల మీదుగా రూ. 10వేలు అందచేత



అగ్ని న్యూస్, మార్కాపురం రాష్ట్రస్థాయిలో క్రీడల్లో వికసిస్తున్న శ్రీ వాణి కి పలువురు అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించాలని ఆకాంక్షిస్తూ, పలువురు దాతలు స్పందిస్తున్నారు. మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులు 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని క్రీడాకారిణి శ్రీవాణికి అందజేశారు.మార్కాపురం ఎంపీడీవో తోట చందన చేతుల మీదుగా సంస్థ ప్రతినిధులు శ్రీవాణీకి శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నగదు అందజేశారు. అనంతరం ఎంపీడీవో తోట చందన మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువుల పట్ల కూడా ఆసక్తి చూపించి, రిజర్వేషన్లు అందుకొని ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని సూచించారు.కోచ్ చిట్టి బాబు ను అభినందించారు. తనకు అండగా నిలిచిన దాతలకు శ్రీవాణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ సేవాసమితి ప్రతినిధులు రాజగోపాల్, శ్రీరాములు, రాజశేఖర్,కడియం అల్లూరయ్య , కడియం వెంకటేశ్వర్లు,కాయకాకుల వెంకటేశ్వర్లు, గుమ్మ నాగార్జున, గుమ్మ అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## త్రిపురాంతకేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తాడిపత్రి





అగ్ని న్యూస్, త్రిపురాంతకం: యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్ శనివారం ప్రముఖ శైవ క్షేత్రం త్రిపురాంతకేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట త్రిపురాంతకం మండలం నాయకులు ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, పుల్లలచెరువు మండలం నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, యర్రగొండపాలెం నాయకులు ఇమ్మడిశెట్టి సుబ్బారావు, ఆలయ కమిటీ చైర్మన్ మల్లికార్జున తదితరులు ఉన్నారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర్ తదితరులకు ప్రత్యేక పూజలు చేయించి,వేద ఆశీస్సులు అందించారు.

## హెూంగార్డ్ కాలనీలో దుప్పట్లు పంపిణీ





అగ్ని న్యూస్, మార్కాపురం: ఆదియోగి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో, సేవా భారతి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పట్టణ శివారు ప్రాంతమైన హెూంగార్డ్ కాలనీలో నివాసముంటున్న వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదియోగి ఫౌండేషన్ చైర్మన్ బొంతల కృష్ణ కుటుంబీకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా భారతి ప్రతినిధులు జింకల రాంగోపాల్, ఇమ్మడి ఆంజనేయులు, పసుపులేటి వెంకటేశ్వర్లు, మల్లికార్జున, రామకృష్ణ, అంజిరెడ్డి,మణికంఠ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద పోలీసు తనిఖీలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని మేడపి సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద శనివారం పోలీసులు, వాహన తనిఖీ చేపట్టారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పలువురు అక్రమ మద్యం సరఫరా చేస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు ముమ్మరం గా నిర్వహించినట్లు తెలుస్తోంది.



## పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఆర్ బాలూ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం: పబ్లిక్ ప్రాసిక్యూటర్ కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అందరు గుంటూరులోని గుంటూరు క్లబ్ లో హాజరై స్టేట్ అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. స్టేట్ కమిటీ లో మార్కాపురం కు చెందిన ఆర్ బాలూ నాయక్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ 6 ఏ.డీ.జె కోర్టును స్టేట్ కమిటీ లో జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పి పి నాయక్ ను స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు అభినందించారు.

# పట్టణ ప్రముఖులకు అయోధ్య అక్షతలు పంపిణీ











అగ్ని న్యూస్, మార్కాపురం: అయోధ్య లో ఈ నెల 22వ తేదీ న ప్రాణప్రతిష్ట నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పట్టణంలోని పులువురు ప్రముఖులకు ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు శనివారం అయోధ్య అక్షతలు అందచేసి ఆహ్వానం పలికారు. దేశవ్యాప్తంగా అయోధ్య రామయ్య ప్రతిష్ట ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. 22వ తేదీ న ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, రామాలయాలలో భజనలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వచ్చే రెండు రోజుల పాటు ప్రముఖులను కలిసి అక్షతలు అందచేసి, ఆహ్వాన పత్రిక అందచేస్తామని ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రముఖులు నాదెండ్ల సుబ్రహ్మణ్యం, యక్కలి కాశీ విశ్వనాథం,పెనుగొండ కేశవరావు, ఆలయ ఈవో గొలమారు శ్రీనివాసరెడ్డి, గోళ్ళ వరలక్ష్మి లకు ధర్మజాగరణ ప్రాంత ప్రముఖ్ వేముల సుబ్బారావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ, జిల్లా సేవా ప్రముఖ్ జింకల రాంగోపాల్,నగర కార్యవాహ్ మందటి అంజిరెడ్డి,మేడా ప్రసాద్ లు అక్షతలు అందచేశారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)